# జడ కోలాటాలు

మా నాన్నగారి ఊరు బందరు దగ్గరలో ఉన్న చిలకలపూడిలోనూ, బృందావనపురం ప్రాంతంలోనూ ఈ జడ కోలాటాలు ఆడేవారు. పెద్ద పెద్ద పందిళ్ళలో ఈ జడ కోలాటాలు ఆడేవాళ్ళు. ఇవి ఒక విధంగా రాస లీలల్లో భాగం.

బందరులో కానుకొల్లు నరసింహారావుగారు ఈ రాసలీల నాటకాలకు ప్రసిద్ధి. ఆయనే ఈ తరహా కళలని ప్రాచుర్యంలోకి తీసుకుని వచ్చారు అని ఆ చుట్టుపక్కల వాళ్ళు చెపుతారు.

సరే ఇక జడ కోలాటల కళకి వస్తే ఒక ఎత్తు దిబ్బ మీద ఈ రాసలీలలు ఆడే నటులు, నటి మణుల సంతానం, పిల్లలందరూ రాధాకృష్ణులుగానూ, గోపికలుగాను అభినయిస్తూ ప్రదర్శన జరుపుతూ ఉంటే, వారి తలిదండ్రులు అంతా వీక్షించేవారిగా ఉంటూ తంబూరా, హార్మోనియం, మద్దెల, డోలు, సన్నాయి మొదలయిన వాటితో గోపికా గీతాలు భజన రూపంలో పాడుతూ ఉండేవాళ్ళు.

ఇవి చూడటానికి బందరు నుంచే కాక చుట్టు పక్కల ఉన్న ఊర్ల నుంచి కూడా ప్రేక్షకులు హాజరయ్యేవారు. వచ్చిన జనాలు , అక్కడ ఉన్న స్థలం సరిపోకపోతే , పక్కనే ఉన్న చెట్లు ఎక్కి  మరీ చూసేవారు. అంత పెర్రి ఉండేది వీటికి ఒకప్పుడు అని  మా తాతయ్య చెప్పారు.


మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org
PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ కళారూపం మన పక్క రాష్ట్రం కర్ణాటకలో కూడా వేరే రూపంలో ఉంది అని తెలియవచ్చింది. ఒక 15 మంది కళాకారులు గుంపుగా ఏర్పడి ఒక స్తంభం పాతి దాని కొస నుండి రంగు రంగుల తాళ్ళు వేళ్ళాడదీసి, ఆ తాళ్ళని చేతుల్లో పట్టుకుని, పాటలు పాడుతూ వలయాకారంలో తిరుగుతూ ఆ తాళ్ళని జడ లాగా పేని , మళ్ళీ ఆ జడని ముడి పడకుండా పిడతీస్తారు అట. ఆ పాటలు, ఆ జడ వెయ్యటం, పిడతీయటం చూడటానికి భలేగా ఉంటుంది అని కొంత మంది మిత్రులు చెప్పారు.

Keywords: jaDa kOlATamu, jaDa kOlATam, kOlATam lO oka roopam, Andhra dESa kaLArUpAlu, chilakalapUDi, bandaru, pandiri, pandiLLu



PDF created with pdfFactory trial version www.pdffactory.com